# NATIONAL SERVICE SCHEME

## Yogi Vemana University

Kadapa -516005, Andhra Pradesh.

**Dr. A. Madhusudhana Reddy** — **Email: yvunss@gmail.com**
**Programme Coordinator** — **Cell: 9885902899**

# Report on

***One-day massive cleaning Programme***

***Swachhta Action Plan•2020•21 at Public Place***




**Submitted To**
**The Regional Directorate of NSS**
**C Block 3rd Floor**
**Kendriya Sadan, Sultan Bazar**
**Hyderabad – 500095**

# *Swachhta Action Plan-2020-21*

Creation of sanitation infrastructure, Engagement of **Swachhta** cadre/volunteers for generating awareness about the importance of **Swachhta** in society and the Office, regular special Cleanliness Drives of the public places with involving huge number of NSS volunteers. In this connection NSS Cell Yogi Vamana University received special program on One day Massive Cleaning Program at public places. The University NSS Cell has selected one public place New APSRTC Bus Station in Kadapa.

The National Service Scheme (NSS) of Yogi Vemana University Kadapa conducted a one day massive cleaning programme in Kadapa New APSRTC Bus Station Town on 6th February, 2021. Around 500 student volunteers from eight Degree Colleges from Kadapa town participated in the progrmme and cleaned up the Central Bus Stand premises. The programme was carried out by YVU NSS units as part of Swahhata Abhiyaan – 2021, an initiative of Ministry of Sports and Youth Affairs, Government of India informed Dr. A. Madhusudhan Reddy, Coordinator of YVU NSS. Speaking on the occasion the Registrar of YVU Prof D. Vijaya Raghava Prasad stated that the voluntary participation of more than 500 volunteers from the different degree colleges is a true indication of the spirit of service and social responsibility among the students and it should be accolade by everyone. The Asst. Youth Officer Mr. K. C. Reddy participated as a observer from Regional Directorate Hyderabad has mentioned about the massive cleaning Program. The In-charge Manager of APSRTC, Kadapa Srinivasulu and Circle Inspector Goverdhan Reddy appreciated the efforts of the students. The The programme officer of NSS Dr. S. Goverdhana Naidu, Dr. T. Chandrasekhar, Dr. Vasugovardhan Reddy, Dr. Venkata Rami Reddy, Dr. Sunitha, Dr. Saritha, Dr. Rajagopal Reddy all NSS Programme officers of participated degree colleges, Dr. A. Ramanjaneya Reddy from Manavatha has participated in the programme. The coordinator Dr. A.Madhusudhana Reddy has arranged tea, snacks, water, working lunch, masks and gloves to the participants.

## Inauguration of programme












# Massive cleaning NSS Volunteers and POs






AP04BL9514








BIE, AP.
BIE, AP.
BIE, AP



## Inspection by Mr. K. C.Reddy and Dr. A. Madhusudhana Reddy NSS PC YVU








EXPRESS

## Lunch arrangements to NSS Volunteers and POs







## NEWS CLIPS

సాక్షి
వైఎస్ఆర్ జిల్లా

3/3

Recommended by Colombia

# చైతన్యానికి సూచికలు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

- వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య డి. విజయరాఘవప్రసాద్
- 500 మంది వలంటీర్లతో చెత్తపై సమరం

**వైవీయూ/కోటిరెడ్డి సర్కిల్:** జాతీయ సేవాపథకం వలంటీర్లు చైతన్యానికి సూచికలుగా, స్ఫూర్తిగా నిలుస్తున్నారని వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య డి. విజయరాఘవప్రసాద్ అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్యప్రణాళిక–2021లో భాగంగా ఒక్కరోజు భారీ పరిశుభ్రత కార్యక్రమం శనివారం కడప ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు వివిధ కళాశాలల నుంచి పెద్దసంఖ్యలో వలంటీర్లు రావడం అభినందనీయమన్నారు. ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జితేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ప్రాంగణాన్ని పరిశుభ్రం చేసేందుకు ఎన్ఎస్ఎస్ చేస్తున్న కృషిని కొనియాడారు. వలంటీర్ల స్ఫూర్తిని ప్రయాణీకులు గమనించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎ. మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ యాక్షన్‌ప్లాన్ రాష్ట్రంలో మూడు కళాశాలలు ఎంపిక కాగా అందులో వైవీయూ ఒకటి కావడం సంతోషకరమన్నారు. ఆర్టీసీ ఇన్‌చార్జ్ డీఎం శ్రీనివాసులు, సీఐలు గోవర్ధన్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు గోవర్ధన్‌నాయుడు, చంద్రశేఖర్, వసుగోవర్ధన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.



స్వచ్ఛతా కార్యక్రమాల్లో వలంటీర్లు

# వైవీయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

కడప వైవీయూ, మార్చి 6 : వైవీయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండులో శుభ్రత-పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా 500 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైవీయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం జరిగింది. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్యక్రమ ప్రణాళిక 2021లో భాగంగా ఒక్కరోజు భారీ పరిశుభ్రత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ విజయరాఘవప్రసాద్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆర్టీసీ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఆర్టీసీ పరిసర ప్రాంతాల్లోని చెత్తాచెదారాన్ని ఏరి కాల్చివేశారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జితేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, పోతిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల, శ్రీహరి డిగ్రీకళాశాల, నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, సెయింట్ జోసఫ్ కళాశాల, ప్రభుత్వ బాలికల కళాశాల, జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ గోవర్ధన్‌నాయుడు, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ వసుగోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ వెంకటరామిరెడ్డి, డాక్టర్ సునీత, డాక్టర్ చరిత, తదితరులు పాల్గొన్నారు.



చెత్తను తొలగిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

దన్నారు. మైనర్ బాలికలను లైంగిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా ద్వారా ప్రచారం నిర్వహి స్తున్నారు.

# చైతన్యానికి సూచికలు వాలంటీర్లు

## వైవీయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీలు, ఆర్టీసీ ప్రాంగణం శుభ్రత



ఆర్టీసీ ప్రాంగణంలో పరిసరాలు శుభ్రం చేస్తున్న వాలంటీర్లు

**ప్రజాశక్తి-కడప అర్బన్**

జాతీయ సేవా పథకం వాలంటీర్లు చైతన్యానికి సూచికలుగా, స్ఫూర్తిగా నిలుస్తున్నారని యోగి వేమన విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య దుర్భాక విజయ రాఘవ ప్రసాద్ అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్య ప్రణాళిక – 2021 భాగంగా ' ఒకరోజు పరిశుభ్రత కార్యక్రమం (వన్డే మాసివ్ క్లీనింగ్ ప్రోగ్రాం)'లో భాగంగా శనివారం యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా సంస్థ సమన్వయకర్త డాక్టర్ ఎ. మధుసూదన్‌రెడ్డి నిర్వహణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వైవీయూ కులసచివులు మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవలందించేందుకు వివిధ కళాశాలల నుంచి కదలివచ్చిన విద్యార్థులను అభినందించారు. ఆర్టీసీ ప్రాంతీయ సంచాలకులు జితేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ప్రాంగణాన్ని పరిశుభ్రం చేసేందుకు ఎన్ఎస్ఎస్ చేస్తున్న కృషిని కొనియాడారు. విద్యార్థుల స్ఫూర్తిని ప్రయాణికులు గమనించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. వైవీయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎనిమిది కళాశాలల నుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీగా వచ్చి స్వచ్ఛ కార్యక్రమాలపట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చారని వెల్లడించారు. స్వచ్ఛ యాక్షన్ ప్లాన్ రాష్ట్రంలో మూడు కళాశాలలు ఎంపిక కాగా అందులో వైవీయూఒకటి కావడం సంతోష దాయకమన్నారు. ఎపిఎస్ఆర్టీసీ బాధ్యలు మేనేజర్ శ్రీనివాసులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధనరెడ్డి విద్యార్థులను వాలంటీర్లను అభినందించారు. కార్యక్రమంలో కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల, శ్రీహరి డిగ్రీ కళాశాల, నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల కళాశాల, ఎస్టీ జోసెఫ్ జూనియర్ కళాశాల, బాలుర కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు, ప్రోగ్రామ్ ఆఫీస్లు డాక్టర్ గోవర్ధన్ నాయుడు, డాక్టర్ టి. చంద్రశేఖర్, డాక్టర్ వసుగోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ వెంకట్రామిరెడ్డి, డాక్టర్ సునీత, డాక్టర్ సరిత, డాక్టర్ రాజగోపాల్‌రెడ్డి అన్ని కళాశాలల పీవోలు, మానవతా సంస్థ ప్రతినిధి డాక్టర్ ఎ. రామాంజిరెడ్డి పాల్గొన్నారు.

7

# చెత్తపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సమరం



కడప ఆర్టీసీ బస్టాండు పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**యోవేవి, న్యూస్‌టుడే:** జాతీయ సేవా పథకం వాలంటీర్లు చైతన్యానికి సూచికలుగా, స్ఫూర్తిగా నిలుస్తున్నారని యోగి వేమన విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య దుర్భాక విజయరాఘవప్రసాద్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఒకరోజు భారీ పరిశుభ్రత కార్యక్రమం యోవేవి జాతీయ సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టారు. కడప ఆర్టీసీ బస్టాండు ఆవరణలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమానికి హాజరయ్యారు. ఆర్టీసీ ఆర్ఎం జితేంద్రనాథ్‌రెడ్డి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేస్తున్న కృషిని కొనియాడారు. యోవేవి ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టరు మధుసూదన్‌రెడ్డి , ఆర్టీసీ బాధ్య మేనేజరు శ్రీనివాసులు, సీఐ గోవర్ధనరెడ్డి పాల్గొన్నారు.

# కాలు దువ్వుతోంది!

# NATIONAL SERVICE SCHEME

## Yogi Vemana University

Kadapa -516005, Andhra Pradesh.

**Dr. A. Madhusudhana Reddy**
**Programme Coordinator**

**Email: yvunss@gmail.com**
**Cell: 9885902899**

Date: 12-11-2021

**SUCCESS STORY ON**

## DISTRIBUTION OF 75 THOUSAND MEDICINAL PLANTS

## In View of Azadi Ka Amrit Mahotsav

(In connection with 75th Anniversary of Indian Independence (Azadi Ka Amrit Mahotsav )

I am herewith sending the success story of distribution 75 thousand medicinal plants raised at Botanical garden Yogi Vamana University, Kadapa Andhra Pradesh with help of **NSS Volunteers.** In India is the only the **NSS Cell** is successfully completed distribution of medicinal plants to **NSS volunteers,** Farmers, public, households, Colleges, Universities, NGO organization in and around the Andhra Pradesh within three months. In connection with 75th Anniversary of Indian Independence (Azadi Ka Amrit Mahotsav )1st August 2021 to October 2021. The distributed medicinal plants all are growing well in their respective places and our NSS volunteers are visited personally and monitored and given good awareness on medicinal plants and their home remedies



| S.No. | Name of the Organization | Place | Total No. of Attendees | Total No. of Farmers /Students/Public/NSS Volunteers | Number of Medicinal Plant Saplings distributed |
|---|---|---|---|---|---|
| 1 | NSS Yogi Vamana University | Kadapa, YSR Dist. Andhra Pradesh | 7,500 | 5,200 | 75,259 |

## List of Medicinal Plants distributed

| **1st August 2021 to 31st October 2021** | | |
|---|---|---|
| **Names of plants distributed** | **Number of Plants Distributed** | **Distributed to** |
| *Aegle marmelos, Saraca asoca, Becopamonnieri, Aloe veera, Rauvolfia serpentina, Ocimum sactum, Centella asiatica, Pterocarpus santalinus, Pterocarpus marsupium, mentha, pudina, Maravam, Davanam, Santalum album, Curry leaves etc.,* | 75,259 | A.P Universities, Local Villages Degree and Junior colleges, Schools, farmers, public and Students in YSR dist and NSS Volunteers |

# Action taken Photos on Distribution Medicinal Plants



Medicinal plants raising activities (*Saraca asoca*)





**YVU Registrar with Saraca asoca (Seeta asoca )Major Distributed Medicinal Plant**





**Sarpagandha plantation and matured plants in the field**





Planatation of *Saraca asoca* and plant in the filed

## Medicinal plants distribution





**Prof. M Surya Kalavathi, Vice Chancellor Inaugurating Distribution of Medicinal plants**






**Dr. B. M. Reddy, Chairman, A.P. State Biodiversity Board Distributing Medicinal plants**




**Dr A. Madhusudhana Reddy, PI APMAPB Project distributing the plants Police battalion**




**Medicinal plants Distributed to Loyola Degree college Pulivendula**





**Medicinal plants sending by tractors to Colleges, Schools and Villages**

# Medicinal plants distribution

**Dr A. Madhusudhana Reddy, NSS Program Coordinator  distributing the plants**









# New Coverage in Print media

## ఔషధ మొక్కల పంపిణీ

**75 వేల మొక్కలు పంపిణీ లక్ష్యంగా ముందుకు**
**వైవీయూ వీసీ ఆచార్య సూర్యకళావతి వెల్లడి**



విద్యార్థులకు ఔషధ మొక్కలు అందిస్తున్న వీసీ

**కడప ఎడ్యుకేషన్, అక్టోబర్ 8 (ప్రభ న్యూస్):** భారత స్వాతంత్ర్య 75 వ వార్షి కోత్సవం (ఆజాదీ కా అమృత్ మహోత్సవ్) సందర్భంగా 75 వేల ఔషధ మొ క్కల పంపిణీ కార్యక్రమం కొనసాగు తున్నట్లు యోగి వేమన విశ్వవిద్యాల యం ఉపకులపతి ఆచార్య మునగాల సూర్య కళావతి వెల్లడించారు. శుక్రవా రం బొటానికల్ గార్డెన్లో విద్యార్థులకు, ప్రజలకు ఔషధ మొక్కలను ఉపకు లపతి ఆచార్య సూర్య కళావతి , కులసచివులు ఆచార్య శ్రీ విజయ రాఘవ ప్రసాద్, ప్రధానాచార్యులు చంద్రమతి శంకర్ పంపిణీ చేశారు. 75 సంవత్స రాల భారత స్వాతంత్ర్య వార్షికోత్సవం (ఆజాది కా అమృత్ మహోత్సవ్) లో ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు జాతీయ ఔషధ మొక్కల బోర్డు, న్యూఢిల్లీ వారు దేశవ్యాప్తంగా 75 లక్షల ఔషధ మొక్కల పంపిణీ కోసం ఆయుష్ ఆప్కే ద్వార్ అనే జాతీయ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందు లో భాగంగా 75వేల మందు మొక్కలను పంపిణీ చేసే లక్ష్యాన్ని యోగి వేమ న విశ్వవిద్యాలయం చేపట్టింది. ఇంత పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఒకే ఒక విశ్వవిద్యాలయం యోగి వేమన యూనివర్సిటీ కావడం గర్వించదగ్గ విషయమని ఉపకులపతి ఆచార్య సూర్య కళావతి పేర్కొన్నారు. వై వి యు వృక్షశా.... సహా ఆచార్యులు, ప్రాజెక్ట్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఎ. మధుసూధన రెడ్డి మాట్లాడుతూ వై వి యు లో సీత అశోక (సరకా అసోకా), మారేడు, బ్రామి, సెంటెల్లా, శ్రీగంధం, సర్పగ్ధి, అశ్వగంధ, తాని, నేరేడు, ఉసరి, రెడ్సాండర్స్ ,కరివేపాకు మొక్కలు, తులసి, అలోవ్ వీరా మొక్కలను పెంచి పంపిణీ చేస్తున్నామన్నారు. 75 వేల మొక్కలను పంపిణీ చేసే కార్యక్రమం డిసెంబర్ పూర్తవుతుం దన్నారు. విశ్వవిద్యాలయ పాలక .మండలి సభ్యులు డాక్టర్ వై.పి. వెంకటసుబ్బయ్య, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

సాక్షి
వైఎస్ఆర్ జిల్లా

3/4

## వైవీయూలో ఔషధ మొక్కలు పంపిణీ



ఔషధ మొక్కలు పంపిణీ చేస్తున్న వైవీయూ వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ తదితరులు

వైవీయూ : ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా యోగివేమన విశ్వవిద్యాలయంలో 75 వేల ఔషధ మొక్కల పంపిణీ కార్యక్రమం కొనసా గుతోందని వైవీయూ వైస్ చాన్స్‌లర్(వీసీ) ఆచార్య మునగాల సూర్యకళావతి పేర్కొన్నారు. శుక్రవారం వైవీయూ బొటానికల్ గార్డెన్‌లో విద్యార్థులు, ప్రజ లకు ఔషధ మొక్కలను వీసీ పంపిణీ చేశారు. బొటానికల్ గార్డెన్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఎ. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ సీత అశోక, మారేడు, బ్రామి, సెంటెల్లా, శ్రీగంధం, సర్పరి, అశ్వగంధ, తాని, నేరేడు, ఉసిరి, రెడ్‌సాండర్స్, కరి వేపాకు మొక్కలు, తులసి, అలోవీరా తదితర మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది చివరినాటికి 75 వేల మొక్కల పంపిణీ పూర్తవుతుం దని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య డి. విజయరాఘవప్రసాద్, ప్రిన్సిపాల్ ఆచార్య పి. చం ద్రమతీశంకర్, పాలకమండలి సభ్యుడు డాక్టర్ వై.పి. వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు వీసీ అభినందన:** యోగివే మన విశ్వవిద్యాలయం పరిధిలోని ఎన్ఎస్ఎస్ వలం టీర్లు ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ వేడుకలకు ఎంపికవడం పట్ల వైస్ చాన్స్‌లర్(వీసీ) ఆచార్య మునగాల సూర్య కళావతి హర్షం వ్యక్తం చేశారు. కడప ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన జి. నవ్యశ్రీ, కమలా పురం సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాల వలంటీర్ రాజేష్‌ఖన్నా ప్రీ రిపబ్లిక్ డే వేడు కలకు ఎంపికయ్యారు. ఈనెల 12 నుంచి 21వ తేదీ వరకు మహారాష్ట్రలోని జల్‌గావ్‌లోని కేబీసీ నార్త్‌లోని మహారాష్ట్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించే ప్రీ రిపబ్లిక్ డే క్యాంపునకు వీరు హాజరవుతారు. ఎంపికై న వలంటీర్లను శుక్రవారం వీసీ అభినందించారు. రిపబ్లిక్ డే పరేడ్ వేడుకలకు ఎంపికయ్యేలా కృషిచే యాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య డి. విజయరాఘవప్రసాద్, ప్రిన్సిపాల్ ఆచార్య పి.చంద్రమతీశంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.ఎ. మధుసూదన్‌రెడ్డి, పీఓలు డా. జి. విజయలక్ష్మి, విజయ్‌కుమార్, అయ్యవారప్ప, పీఆర్‌ఓ డా. ఎస్.వి. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## 75 వేల మొక్కల పంపిణీ లక్ష్యం

**యోగి వేమన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే :** భారత స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవం(ఆజాదీ కా అమృత్ మహోత్సవ్) సందర్భంగా 75 వేల ఔషధ మొక్కలను పంపిణీ చేయడమే తమ లక్ష్యమని యోవేవి ఉపకులపతి సూర్యకళావతి పేర్కొన్నారు. శుక్రవారం బొటానికల్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డి. విజయరాఘవప్రసాద్, ప్రిన్సిపల్ చంద్రమంతి శంకర్‌తో కలిసి విద్యార్థులకు, ప్రజలకు ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపల్, అధ్యాపకులు

# యోగివేమన యూనివర్శిటీని సందర్శించిన బాలశివ కళాశాల సైన్స్ విద్యార్థులు

**మైదుకూరు టౌన్ అక్టోబర్ 28 ప్రభన్యూస్.** మైదుకూరు వనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ మరియు ఇంటర్ కళాశాల విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ విజ్ఞానం ఎంతో అవసరమని ప్రిన్సిపాల్ ఎస్ వి సురేష్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు యోగి వేమన విశ్వవిద్యాలయానికి సందర్శించడానికి వెళ్ళిన బాల శివ డిగ్రీ మరియు ఇంటర్ సైన్స్ విద్యార్థులు యోగి వేమన విశ్వవిద్యాలయం లో ఉన్న సైన్స్ ల్యాబ్ లు అందులోఉన్న పరికరాల యొక్క ఉపయోగాలగురించి రేపటి చదువులకు ఈపరికరాలు ఏ విధంగా ఉపయోగపడతాయో క్షుణ్ణంగా తెలుసుకోవడం జరిగింది. యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఉండే బొటానికల్ గార్డెన్ అందులోని ప్రతి మొక్క గురించి వాటి శాస్త్రీయ నామాలు ఏమిటి అవిఎలా ఉపయోగపడతాయి అనే విషయం పట్ల యూనివర్సిటీ ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి విద్యార్థిని విద్యార్థుల తో మాట్లాడుతూ చెట్లవల్లఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయి. వాటిని ఎందుకోసం వాడతారు. బొటానికల్ గార్డెన్ లో ఉండే ప్రతి మొక్క గురించి ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి వివరించడం జరిగింది. అలాగే విద్యార్థులు అక్కడ ఉన్న వాటిని చూస్తూ యోగి వేమన విశ్వవిద్యాలయం లో ఎంతో అద్భుతంగా కనిపించే ఎత్తయిన క్యాంపస్ భవనాలు, అక్కడ ఉండే సైనర్స్ విద్యార్థుల కళా నైపుణ్యాలు, ఆట స్థలాలు, లైబ్రరీ సౌకర్యాలు, ల్యాబ్లు,ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణం విద్యార్థులకు మక్కువ పై చదువులకు యోగి వేమన



మొక్కలను పరిశీలిస్తున్న విద్యార్థులు

విశ్వవిద్యాలయానికి ఇక్కడికే రావాలన్నా కోరిక విద్యార్థుల్లో ఎంతగానో ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవి కళ్యాణ్, బాట్నీ లెక్చరర్ కళ్యాణి, నరసింహులు , జువాలజీ లెక్చరర్ శేఖర్, బయోటెక్ లెక్చలర్ శివ పాల్గొనడం జరిగింది.





# యోగివేమన యూనివర్సిటీని సందర్శించిన బాలశివ కళాశాల సైన్స్ విద్యార్థులు

మైదుకూరు:( ప్రతినిత్యం:అక్టోబర్ 28)

మైదుకూరు వనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ మరియు ఇంటర్ కళాశాల విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ విజ్ఞానం ఎంతో అవసరమని ప్రిన్సిపాల్ ఎస్ వి సురేష్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు యోగి వేమన విశ్వవిద్యాలయానికి సందర్శించడానికి వెళ్ళిన బాల శివ డిగ్రీ మరియు ఇంటర్ సైన్స్ విద్యార్థులు యోగి వేమన విశ్వవిద్యాలయం లో ఉన్న సైన్స్ ల్యాబ్ లు అందులోఉన్న పరికరాల యొక్క ఉపయోగాల గురించి రేపటి చదువులకు ఈ పరికరాలు ఏ విధంగా ఉపయోగపడతాయో క్షుణ్ణంగా తెలుసుకోవడం జరిగింది. యోగి వేమన విశ్వవిద్యాలయం లో ఉండే బొటానికల్ గార్డెన్ అందులోని ప్రతి మొక్క గురించి వాటి శాస్త్రీయ నామాలు ఏమిటి అవిఎలా ఉపయోగపడతాయి అనే విషయం పట్ల యూనివర్సిటీ ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి విద్యార్థిని విద్యార్థుల తో మాట్లాడుతూ చెట్లవల్లఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయి. వాటిని ఎందుకోసం వాడతారు. బొటానికల్ గార్డెన్ లో ఉండే ప్రతి మొక్క గురించి ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి వివరించడం జరిగింది. అలాగే విద్యార్థులు అక్కడ ఉన్న వాటిని చూస్తూ యోగి వేమన విశ్వవిద్యాలయం లో ఎంతో అద్భుతంగా కనిపించే ఎత్తయిన క్యాంపస్ భవనాలు, అక్కడ ఉండే సైనర్స్ విద్యార్థుల కళా నైపుణ్యాలు, ఆట స్థలాలు, లైబ్రరీ సౌకర్యాలు, ల్యాబ్లు,ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణం విద్యార్థులకు మక్కువ పై చదువులకు యోగి వేమన విశ్వవిద్యాలయానికి ఇక్కడికే రావాలన్నా కోరిక విద్యార్థుల్లో ఎంతగానో ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవి కళ్యాణ్, బాట్నీ లెక్చరర్ కళ్యాణి, నరసింహులు, జువాలజీ లెక్చరర్ శేఖర్, బయోటెక్ లెక్చలర్ శివ పాల్గొనడం జరిగింది.

## పరిశ్రమల స్థాపనతో గ్రామీణ యువతకు